
# రెప్పల చప్పుడు

## రెహాన్ శ్రీనివాస్



ఇదంతా జరిగి దాదాపుగా రెండేళ్ళయ్యింది. అప్పుడు ఆ అమ్మాయి ఐదో తరగతి చదువుతూండేది. నేనా స్కూల్లో ఒకటో తరగతి ఉపాధ్యాయుడిని. నాకు అదే సంవత్సరం బదిలీ అయ్యిందా వూరు. పిల్లలకి పాఠాలుకన్నా ఆటపాటలు నేర్పించడమే నా కిష్టం. అందువల్లేనేమో పిల్ల లంతా తొందరగానే దగ్గరయ్యారు.

ఐదో తరగతి మాష్టారు రాకపోతే అప్పుడప్పుడు నేనెళ్ళేవాడిని. గదిలో అడుగుపెట్టగానే పాటలని ఒకరు, పాఠాలని ఒకరు, ఆటలని ఒకరు, కథలని ఒకరు అరిచేస్తున్నారు. తరగతంతా దద్దరిల్లింది. ఏమనాలో ఆలోచిస్తున్నంతలో ''ఎందుకలా గొడవ పెడతారు మేష్టారికి ఏది ఇష్టమైతే అది చెప్తారు'' అని గదమాయించింది. తను క్లాసు లీడరు కాకపోయినా. అందరూ నిశ్శబ్దంగా వుండిపోయారు నా వంక చూస్తూ. గడుసు పిల్లే అనుకున్నాను మనసులో. ఎప్పుడూ ఉతికి ఆరేసిన బట్టలతో, ఒళ్లంతా పసుపుతో, రెండు జడలు, అంతలేసి కాటుక కళ్లతో చురుకుగా చూడముచ్చటగా వుంటుంది తను. చెప్పిన పాఠాలు వెంటనే అప్పజెప్పేది. ఎవరైనా ఒకమాట అంటే అంతే వేగంతో తిరుగు సమాధానమిచ్చేది. తన వెంట నలుగురైదుగురు పిల్లల్ని తిప్పుకునే తను ఎప్పుడూ నా చుట్టూ తిరిగేది. ఇంటర్వెల్ ఇచ్చినా ఇంటి బెల్ మోగినా చటుక్కున నా దగ్గర వాలేది తన సమూహంతో. పిల్లలందరికీ మధ్యాహ్నం భోజనాలు స్కూల్లోనే పెట్టేవారు. పిల్లలందరూ తిన్న తరువాత మేము తినేవాళ్ళం. మొదటి ముద్ద నాకు పెట్టిన తరువాతే తను తినేది.

ఆ ఊరికి పదిహేను కిలోమీటర్ల దూరంలో మా ఊరు. అప్ అండ్ డౌన్ చేసేవాడిని. ఉదయం బస్సు దిగినప్పటినుండి సాయంత్రం బస్సు ఎక్కే వరకూ నాతోనే వుండేది ఆ అమ్మాయి. శివారెడ్డి గారి గాంధీ తాత కవిత ఒక్కసారి చదివి వినిపిస్తే పదిసార్లు అడిగి మరీ చెప్పించుకునేది. తన క్కూడా చినగాంధీ గారు పరిచయమన్నట్టుగా మురిసిపోయేది. ఇరాక్ పై అమెరికా యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ర్యాలీ చేద్దాం, నినాదాలిద్దామని నేననగానే ర్యాలీలో పాటలు పాడుదామనేది. సరే పాట రాద్దాం పదండని ఓరోరి బుష్ ఒరేయ్ బుష్ ఆపరోరె అమెరికోడ ఆపరోరె నీ యుద్ధం అంటూ వాళ్లకి చెపుతూ రాస్తూ పోతూంటే

ఒరేయ్ బుష్, బాంబుగాని వేసావంటే ఇకనీ పని తుస్సు అని వంతప్రాస కలిపింది. అవాక్కు అవటం నా వంతు. ఏ ఇద్దరి కలహాన్ని కోరుకోనిది పిల్లల హృదయం. ఇక తనను చూసి మిగతా పిల్లలంతా తమకు తోచింది చెప్పి పాటను నాతో పూర్తి చేయించారు. ర్యాలీని విజయవంతంగా నిర్వహించాం. వాళ్ళ ఉత్సాహం చూసి నాలో రెట్టింపు ఉత్తేజం పొడుచుకొచ్చేది. పిల్లలు పెద్దలు దగ్గర నేర్చుకుంటారనేది ఎంత నిజమో, పెద్దలు కూడా పిల్లల దగ్గర నేర్చుకోవలసింది వుందనేది అంతే నిజమనిపించేది వాళ్ళతో గడిపినప్పుడల్లా. అందుకేనేమో వాళ్ళకి పాఠాలు చెపుతున్నాననే స్పృహ ఎప్పుడూ వుండేది కాదు. నేనూ ఐదో తరగతి చదువుతున్నవాడిలా వాళ్ళతో మమేకమైపోయేవాడిని.

ఎప్పటిలాగానే ఆ రోజు కూడా బస్సు దిగగానే నా కళ్ళు తన కోసం వెతుకుతున్నాయి. కనిపించలేదు. బడిలోకొస్తూనే ఐదులోకెళ్ళి వాకబు చేసాను. 'ఈ రోజు ఉదయం ప్రయివేటు క్కూడా రాలేదండి' ఇద్దరు ముగ్గురు పిల్లలు ఒకేసారి సమాధానమిచ్చారు. 'నిన్న రాత్రి అన్నం కూడా తినలేదండి, అలిగిందండి'. వాళ్ళింటి పక్కమ్మాయనుకుంటా చెప్పింది. నన్ను కూడా బడి మానొద్దనే అమ్మాయి బడిమానేసిందంటే ఏమయ్యుంటుదోననుకుంటూ కూర్చుండిపోయాను ఒకటవ తరగతిలో. ఇంతలో చేతిలో పెద్ద మామిడికాయతో నగం నవ్వుతూ నా ముందు కొచ్చాడు నాలుగో తరగతి గురునాథం. ఏదో సాధించినవాడిలా నా చేతిలో పెట్టాడు మామిడికాయ. వాళ్ళ పొలంలో ఏది పండినా తెచ్చిస్తూంటాడు. ఎవరిమ్మన్నారు? మీ తాతయ్య? మీ నాన్న? మీ అమ్మ? అని అడిగితే, 'లేదండి మీకిద్దామని నేనే కోసుకొచ్చా' అంటూ ఎప్పటిలానే సమాధానం చెప్పి తుర్రుమని పారిపోయాడు. వీడికి ఈ గుణం రక్తంలోనే వుండి వుంటుంది. పారిపోతున్న గుర్నాథం వంక చూస్తున్నాను. గుండీల్లేని వాడి చొక్కా గాలికి రెండు వైపులా ఎగురుతూ రెక్కల్లా రెపరెప కొట్టుకుంటున్నాయి. అక్షరాలు సరిగా రాకపోయినా వాడిలో ఎదిగే లక్షణాలు ఈకలు ఈకలుగా అల్లుకుంటున్నాయి. మామిడికాయని తీసుకురాగలిగే నిర్ణయాత్మక స్వేచ్ఛ వాడినలా ఎగిరేటట్లు చేస్తుంది. ఎదగనిస్తుంది.

గుర్నాథం కనిపించకుండా అడ్డంగా ముగ్గురమ్మాయిలు వచ్చి ద్వారం దగ్గర నుంచొని ఈ రోజు మీ ప్రియ శిష్యురాలు రాలేదండి అంటూ గుర్తు చేస్తు మూకుమ్మడిగా వెళ్లిపోయారు. వీళ్లు ముగ్గురూ మూడవ తరగతి అమ్మాయిలు. ఒంటేలు కెళ్ళినా, మంచినీళ్ళకెళ్ళినా కలిసే వెళ్తారు, వస్తారు. వచ్చీపోయేటప్పుడు ఒకటవ తరగతి వైపు చూస్తూ ముసిముసిగా నవ్వుతూంటారు. నేను ఐదు వాళ్ళకి చెప్పిన పాటల్ని వీళ్ళు పాడుతూ వెళ్తూంటారు. పిల్లలు వాళ్ళక్కావలిసింది ఎక్కడుంటే అక్కడికి వెతుక్కుంటూ వెళ్ళిపోతారు. పక్షుల్లా. పిల్లల్ని పెద్దవాళ్ళగా చేసే గుణమిదేనేమో.

మా ఇంట్లో అడుగు పెట్టిన కాసేపట్లోనో కొందరు మేడపై కొందరు జామచెట్టుపై కొందరు మా అమ్మతో మా ఆవిడతోను కొందరు మా ఆరునెలల పాపతోను ఆటల్లో మాటల్లో నిమగ్నమైపోయారు. నేను స్నానం చేసి బయటకు రాగానే ఒక చేత్తో తువ్వాలు తోను మరోచేత్తో కాఫీతోను సిద్ధంగా వుంది తను. పిల్లలందరిలోనూ తనని నేను వేరుగా చూడటానికి ఇలాంటివే ఎన్నో కారణాలు నాకు. సాయంత్రం ఊరంతా తిరిగొచ్చామేమో

కాసేపట్లో వాళ్ళమ్మగారు వచ్చారు. మీ అమ్మాయి...అంటూండగానే 'ఈ మధ్యనే ఇలా తయారౌతుందండి. తెగ పేచీ పెట్టేస్తుంది. ఎందుకో సెప్పదు. వన్నం తినదు. అలుగుతాది. ఇసురుగా మాట్లాడ్డం. పేనాలు తోడేత్తుందండీ. ఊ...దీనికి నాలుగేళ్ళండి వాళ్ళ నాన్న సనిపోయారు. తండ్రి లేని పిల్ల ఒక్కతే ఆడపిల్ల, అని ఎక్కువ గారాబం చేసామండి'. నేను వింటూనే వున్నాను. ఆవిడ ఆగి ఆగి చెపుతూనే వుంది. 'ఇంటి దగ్గర మీ గురించే ఎక్కువ సెపుతుంటాది. మీ మాటైనా వింటాదేమో కొంచెం సెప్పండి. పొలాల వైపు పరుగులెడుతుంది. మేమెవరం పిలిచినా ఇంకా పారిపోతుంది' నేను మధ్యలోనే అందుకొని నేను వెళ్ళి తీసుకొస్తాను. మీరు ఇంటికి వెళ్ళండని నచ్చజెప్పాను. సాయంత్రానికి అంతా సర్దుకుంటుంది మీరు వెళ్ళండనే సరికి అలాగే నంటూ తలూపుతూ ఇంకా ఏదో చెప్పడానికన్నట్లుగా మెల్లిగా వెనుదిరిగిందామె. పేగు తెంచుకు పుట్టిన పిల్లల కోసం నిత్యం ప్రసవవేదన తప్పదు తల్లిదండ్రులకి. కడుపులో వున్నప్పుడెలా వున్నారో తెలియక, పుట్టి బయట పడ్డాక ఈ భూమ్మీదెలా మనగలుగుతారో తెలియక.

నేనొక్కడినే పొలాల వైపు వెళుతుండగా ఊరి చివర కోనేరు వద్ద ఒంటరిగా కూర్చుంది తను. నన్ను చూసి తలదించుకుని చేతులు నులుముకుంటుంది. దగ్గరకెళ్ళి ఏమైందని అడిగాను. సమాధానం లేదు. ఎందుకిలా చేస్తున్నావన్నాను.. మౌనమే సమాధానం. నాతో పాటుగా బడిలోకి రమ్మన్నాను. వచ్చింది. నాకు ఒక గ్లాసు మంచినీళ్ళు తెమ్మన్నాను. తెచ్చింది. నేను కొంచెం తాగి గ్లాసు తనకిచ్చాను. మిగిలినవి తాగమన్నట్టుగా తాగలేదు. కాసేపలా చేతిలోనే వుంచుకుంది. నేను ఒకటవ తరగతి వాళ్లని అక్షరాల ఆకారం గల అట్ట ముక్కలతో పదాలు పేర్చమంటున్నాను. పది పేర్చుమంటే ఒకడు పంది అని పేర్చేసరికి గలగలా నవ్వేసింది తను. నీళ్ళన్నీ తాగేసింది. రేపు మీ ఐదు వాళ్ళని మా ఇంటికి తీసుకెళ్తున్నాను. వస్తావా అని అడిగాను. నిజమేనా అన్నట్టు చూసింది నా వైపు, బాధ నుండి సంతోషం వైపు మలుస్తున్న మొహంతో ఆ పిల్ల. రేపు పదిమందిమీ అమ్మానాన్నలకి చెప్పి బయలుదేరమన్నాను. మళ్ళీ మామూలు మనిషిగా మారిపోయింది అర్ధగంటలో. పిల్లలు ఏడిపిస్తే ఏడుస్తారు నవ్విస్తే నవ్వుతారు. గెలుపు- ఓటమి రెండూ సమానమే ఆ పసికళ్ళకి. తరువాత రోజు బడివిడిచిపెట్టేసరికి పది మందీ టిప్‌టాప్‌గా బయలుదేరారు.

మా ఇంట్లో అడుగుపెట్టిన కాసేపట్లోనో కొందరు మేడపై కొందరు జామచెట్టుపై కొందరు మా అమ్మతో మా ఆవిడతోను కొందరు మా ఆరునెలల పాపతోను ఆటల్లో మాటల్లో నిమగ్నమైపోయారు. నేను స్నానం చేసి బయటకు రాగానే ఒక చేత్తో తువ్వాలు తోను మరోచేత్తో కాఫీతోను సిద్ధంగా వుంది తను. పిల్లలందరిలోనూ తనని నేను వేరుగా చూడటానికి ఇలాంటివే ఎన్నో కారణాలు నాకు. సాయంత్రం ఊరంతా తిరిగొచ్చామేమో అంతా తొందరగానే నిద్రపోయారు, తను తప్ప. పుస్తకం చదువుతూన్న నాదగ్గరకొచ్చి కబుర్లు చెపుతూనే వుంది. ఎప్పుడు నిద్రపోయానో నాకే తెలియలేదు.